కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
ఆదివారం 12, మే 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



3 లో

# భద్రాద్రి జిల్లాలో 144 సెక్షన్ అమలు

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

# చే జిక్కించుకునే జోష్..



5వ పేజీలో..

- కాంగ్రెస్ శ్రేణులతో జన సంద్రమైన.. ఖమ్మం
- కదం తొక్కిన కమ్యూనిస్టులు, కదిలొచ్చిన తెలుగు తమ్ముళ్లు
- భారీ బైక్ ర్యాలీతో విజయవంతంగా ముగిసిన కాంగ్రెస్ ప్రచార.. పర్వం

**ఎటు చూసినా జనమే.. కదన ఉత్సాహంతో కదిలొచ్చిన కాంగ్రెస్ శ్రేణులమయమే. మేమున్నాం.. మీ భారీ విజయంలో బాసటగా నిలుస్తాం అంటూ.. చేయి.. చేయి కలిపిన కమ్యూనిస్టులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులతో ఖమ్మం.. జన గుమ్మమై శనివారం పులకించింది.**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



## మతతత్వ శక్తులను ఓడిద్దాం లౌకిక శక్తులను గెలిపిద్దాం..

- సీసీఏ ప్రతినిధులు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

భారత రాజ్యాంగం పరిరక్షించ బడాలంటే దేశంలో ప్రస్తుతం జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో మోడీ సారధ్యంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని ప్రత్యామ్నాయ పౌర సమూహం ( సీసీఏ) సంస్థ ప్రతినిధులు డా.గోపీనాథ్,డా.వై.రవీంద్రనాథ్, రవిమారుత్, స్పర్శ భాస్కర్, మనోహర్ రాజు లు అన్నారు. ప్రస్తుత ఎన్నికలలో నియంతృత్వ, మతతత్వ శక్తులను ఓడించి రాజ్యాంగ రక్షణ కు పాటుపడే లౌకిక శక్తులను గెలిపించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ చారిత్రక కర్తవ్యం నేడు అందరి మీద ఉందని అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే మిగతా 2లో..

# ఖమ్మం గడ్డపై కాషాయ జెండా ఎగురవేయాలి



- బిజెపి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీలు
- చివరి రోజు హెూరెత్తిన ప్రచారం
- ఎంపీ అభ్యర్థి తాండ్రను గెలిపించాలని పెద్ద ఎత్తున నినాదాలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: ఖమ్మం



పార్లమెంట్ గడ్డపై బిజెపి జెండా ఎగరవేయాలని ఆ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టులకు ఓట్లు వేశారని ఈ ఒక్కసారి బిజెపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం ఖమ్మం పార్లమెంట్ మిగతా 2లో..

# 16 లక్షల 31 వేల 39 మంది ఓటర్లు

- 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 1896 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటు హక్కు
- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని ఈనెల 13వ తేదీన పోలింగ్ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మిగతా 2లో..



# ఖమ్మం గడ్డపై కాషాయ జెండా ఎగురవేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో, మండలాల్లో , గ్రామాల్లో బిజెపి, టిడిపి, జనసేన, ఎంఆర్పిఎస్ సంయుక్తంగా బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్నర్ మీటింగ్ లో పార్టీ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ గుర్తు అయిన కారు రిపేర్ కు వచ్చిందని దాన్ని ఖమ్మం మున్నేటిలో వెయ్యాలని పిలుపునిచ్చారు. భారతదేశం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే మరోసారి మోడీ ప్రధాని కావాలన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ అభ్యర్థి వినోద్ రావు మచ్చలేని వ్యక్తి. నీతి నిజాయితీ గల తాండ్రను ఖమ్మం అభ్యర్థిగా ప్రధానమంత్రి మోడీ గారు పంపించారని తెలిపారు. ఆయనకు ఓటు వేస్తే మీరు మోడీకి ఓటు వేసినట్లేనని చెప్పారు. బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడారు. రాజకీయ స్పీచ్ లు అంటే తెలియని నాకు మీ ఆదర అభిమానులు, నాయకుల సలహాలు సూచనలు ఈ ఎన్నికల ప్రచారాన్ని సక్సెస్ చేసినట్లు తెలిపారు మోడీ సైనికుడిల మీ దూతల పని చేస్తా నని చెప్పారు. ముదిగొండ మండలం ముటకలపల్లి మండలం తిమ్మంపేట (సొంతూరు), ఖమ్మం నగరం లో ఉండి ఇక నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. మోడీ ఆధ్వర్యంలో మరో 30 ఏళ్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. కొద్ది గంటల్లో



పోలింగ్ ఉందని మీరే ఎంపీ అభ్యర్థి అనుకొని ప్రచారం చేయాలని బిజెపి టిడిపి జనసేన ఎంఆర్పిఎస్ శ్రేణులకు సూచించారు. పోలింగ్ రోజున ఉదయం మొదటి రెండు గంటలోనే ఓటు వేసి, ఇతరులతో ఓటు వేయించాలని సూచించారు. ఈ ఓటు మీదే మన భవిష్యత్తు ఆధారపడి ఉందని ఓటర్లకు తెలియజేయాలని ఆయా పార్టీ శ్రేణులను ఎంపీ అభ్యర్థి రావు కోరారు. టిడిపి తో నడిచింది కొంతైన ఎంతో దూరం నడిచిన అనుభవం ఏర్పడిందన్నారు. ఈ అవకాశం మళ్ళీ రాదని ప్రతి ఒక్కరు కమలం పువ్వు పై గుర్తు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నా ధైర్యం.. నా బలగం మీరు.. దేశం మొత్తం చూస్తున్నది ఖమ్మం వైపు. కమల వికాసం గురించి చర్చ జరుగుతోంది. ప్రధాన మంత్రి ఆఫీస్ కూడా ఆరా తీస్తోంది. మోడీ సైనికుడుగా మీ దూతగా పని చేస్తా. ఇక్కడి సమస్యలు డిల్లీ కి తీసుకెళ్లి పరిష్కరిస్తా. ఒక పక్క 18 గంటలు పని చేసి మోడీ ఉన్నారు, వారి కుటుంబంలో ఎవరు లేరు. కాంగ్రెస్ లో తల్లి, కొడుకు, కుమారుడు , భార్య , వియ్యంకుల రాజకీయాల నడుస్తున్నాయి. మోడీదీ భారతదేశమే కుటుం బంగా పాలన సాగుతుందన్నారు. ఒక పక్క దేశం బాగుపడుతుంటే ఖమ్మం ఏ పాపం చేసింది పది ఏళ్ల నుంచి అభివృద్ధి లేదన్నారు. మధిర సత్తుపల్లి పాల్వంచ కొత్తగూడెం తదితర నియోజకవ ర్గాల్లో విద్య, ఉపాధి అవకాశాలు కూడా లేవన్నారు. మన దగ్గర ఫుల్ టాలెంట్ ఉంది. ఇంటి నుంచి పని చేయవచ్చు. ఎంపీ నిర్లక్ష్యంతోనే ఇక్కడ అభివృద్ధి జరగలేదు. నన్ను గెలిపిస్తే నాకు తెలిసిన 30, 40 పెద్ద కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా. మహిళలు, రైతులు ను మోసం చేసి వారు ఇంత వరకూ బాగు పడలేదన్నారు. మే 13 కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టులకు అవకాశం ఇచ్చారని ఈ ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, పార్లమెంట్ ఇంచార్జ్ నంబూరి రామలింగేశ్వర రావు, దేవకి వాసుదేవరావు, అంజయ్య, శారద, దొంగల సత్యనారాయణ, ఉదయ్ ప్రతాప్, నున్నా రవి, పిల్లల మర్రి, వెంకట్, తాజ్ నోత్ భద్రం, కొణతం లక్ష్మీనారాయణ, కుమిలి శ్రీనివాస్, గుత్తా వెంకయ్య, మందా సరస్వతి, దొడ్డ అరుణ మరియు జిల్లా మండల నాయకులు, టిడిపి నాయకులు హరీష్, రాజరాజేశ్వరి ఎమ్మార్పీఎస్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# మతతత్వ శక్తులను ఓడిద్దాం లౌకిక శక్తులను గెలిపిద్దాం..

(మొదటిపేజీ తరువాయి..)

మరోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు.
ప్రజలకిచ్చిన 15 లక్షల రూపాయల నగదు జమ, రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, రైతుల ఆదాయం రెట్టింపు వంటి ప్రజా సమస్యలను బీజేపీ ప్రభుత్వం పరిష్కరించలేదని తెలిపారు. రైతులు, కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తే పాశవికంగా బీజేపీ ప్రభుత్వం అణిచి వేసిందని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యాపారవేత్తలకే అమ్మారని, తద్వారా దేశంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.
పదేళ్ల లోనే 105 లక్షల కోట్ల అప్పులు చేసి దేశ ప్రజలను రుణగ్రస్తులుగా మార్చారని తెలిపారు. ఈ ప్రభుత్వం తిరిగి ఎన్నిక అయితే ప్రజలను మతాల పేరు, మీద కులాల పేరు మీద విభజించి విద్వేషాలు నింపి అశాంతికి గురి చేస్తుందని అన్నారు. బీజేపీ విధానాలను ఎవరైనా ప్రశ్నిస్తే వారి పైన ఉపా లాంటి నియంతృత్వ చట్టాలను ప్రయోగిస్తున్నారని, ప్రతిపక్ష నాయకులను , ప్రజాస్వామికవాదులను జైళ్ళకు పంపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా , స్టాన్ స్వామి ,ప్రభీర్ పుర?యస్థ లాంటి దేశం గర్వించదగిన మేధావులను సైతం బీజేపీ ప్రభుత్వం జైళ్లలో నిర్బంధించడం దారుణమని అన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక భావనలపైన తీవ్రమైన దాడి చేసిందని, రాజ్యాంగ స్వరూపాన్నే మార్చే సాహసం చేసిందని వాపోయారు.అందుకే రాజ్యాంగ రక్షణకు పాటు పడే లౌకిక ప్రజాస్వామిక శక్తులను , పార్టీలను ఈ ఎన్నికలలో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అందులో భాగంగానే బీజేపీ పార్టీని , దానికి సహకరించే ఇతర పార్టీలను ఈ ఎన్నికలలో ఓడించాలని వారు కోరారు. ఇదే సందర్భంలో ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేసి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని , రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమం చిర్రా రవి, దేవిరెడ్డి విజయ్, బండారు రమేష్ పాల్గొన్నారు.

# 16 లక్షల 31 వేల 39 మంది ఓటర్లు

(మొదటిపేజీ తరువాయి..)

మందిరంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి, ఎన్నికల ఏర్పాట్లు, సైలెన్స్ పీరియడ్ పై మీడియా, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమీషన్ పోలింగ్ సమయం ఒక గంట పొడిగించిందని, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటు వేయవచ్చని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 1896 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు కలిపి మొత్తం 16 లక్షల 31 వేల 39 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 7 లక్షల 87 వేల 160 మంది పురుషులు, 8 లక్షల 43 వేల 749 మంది స్త్రీలు, 130 మంది ట్రాన్సజెండర్లు ఉన్నారన్నారు. 30,389 మంది దివ్యాంగులు, 10,318 మంది సీనియర్ సిటీజేన్స్ ఉన్నారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో 27 ఎఫ్ఎస్టీ, 21 ఎస్ఎస్టీ, 31 ఎంసిసి బృందాలు, 203 మంది సెక్టార్ అధికారులు, 6 రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటుచేసినట్లు, వీటికి అదనంగా 5 ఎఫ్ఎస్టీ టీములు శుక్రవారం నుండి నిఘాకు వుంచినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే సినియర్ సిటిజెన్స్, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాలలో వసతులు కల్పించడం జరిగిందని, వారికి ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటుతో ఓటింగ్ కొరకు పోలింగ్ కేంద్రానికి రావడానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి రవాణా సౌకర్యానికి సాక్ష్యం యాప్ ద్వారా దరఖాస్తు చేయాలని, ఇప్పటికి 15 వేల మంది దరఖాస్తు చేసినట్లు ఆయన అన్నారు. పోలింగ్ రోజున సెక్టార్ అధికారులతో పాటు పోలీసు ఎస్కార్ట్ తో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లడం జరుగుతుందని, అలాగే సెక్టార్ ఆఫీసర్ల వద్ద 2 చొప్పున రిజర్వు ఇవిఎం యంత్రాలను అందుబాటులో ఉంచినట్లు, ఎక్కడైనా సమస్య వస్తే రిజర్వు ఇవిఎం యంత్రాలను వాడడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంటులకు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో, మధిర అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి మధిరలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి సత్తుపల్లి లోని జ్యోతి నిలయం హైస్కూల్ లో, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి అశ్వారావుపేట లోని వ్యవసాయ కళాశాలలో ఇవిఎం స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇవిఎం యంత్రాలకు సంబంధించి కమీషనింగ్ చేసి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పోలింగ్ విధుల పట్ల ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, 7-ఏ ద్వారా పోలింగ్ కేంద్రం బయట అభ్యర్థుల లిస్ట్, 12 రకాల గుర్తింపు కార్డుల వివరాలు, పోలింగ్ కేంద్రంలో చేయదగినవి, చేయకూడని వివరాలను ప్రదర్శిస్తారని తెలిపారు. ఓటర్లకు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ ల పంపిణీ పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. ఇట్టి స్లిప్ లో వారి పోలింగ్ కేంద్రం పేరు, సంఖ్య, వారి ఓటరు వరుస సంఖ్య, ఓటరు గైడ్ ఉంటాయని, అవి ఓటరుకు సహాయకారిగా ఉంటాయని, జిల్లాలో ఇప్పటి వరకు 98 శాతం స్లిప్పులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారని, పంపిణీ కాక మిగిలిన వాటిని ఎ.ఎస్.డి. జాబితా తయారుచేసి, సంబంధిత పోలింగ్ కేంద్రాలకు అందజేయడం జరిగిందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లో భాగంగా హెూమ్ ఓటింగ్ సంబంధించి మందికి గాను 2728 మంది ఓటు వేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 86 లక్షల, 26 వేల రూపాయల విలువ గల బహుమతులు, రూ. 3 కోట్ల 47 లక్షల 31 వేల నగదు, రూ. ఒక కోటి 6 లక్షల 40వేల విలువ గల లిక్కర్, రూ. 24 లక్షల 39 వేల విలువ గల గంజాయి సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

## మధిరలో బిజెపి కూటమి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ






మధిర కెరటం న్యూస్ ప్రతినిధి: ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు గెలుపు ను కోరుతూ బిజెపి ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో బారి బైక్ ర్యాలీ మధిర పట్టణంలో నిర్వహించారు. బిజెపి టీడీపీ జనసేన ఎమ్మార్పిస్ కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్డీఏ అభ్యర్థి ని గెలిపించాలని కోరుతూ ప్రతిఒక్కరు కమలం గుర్తు పై ఓటు వెయ్యాలని నినాదాలతో ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, బిజెపి పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, బిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా బీజేవైఎం కార్యదర్శి కాసిన నాగభూషణం, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు కుక్కల రాము, బీజేపీ నాయకులు మాదిరాజు సాయిరామ్, పగడాల నాగేంద్రబాబు, సుమంత్, సాయి,బియ్యవరపు రామకృష్ణ, నాగరాజు, టీడీపీ నాయకులు మైనిడి జగన్, గద్దల ప్రకాశరావు,వేల్పుల కొండా, అనుమోలు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో 144 సెక్షన్ అమలు


- **జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**కొత్తగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఈ రోజు సాయంత్రం 4:00 గంటల నుండి 14.05.2024 సాయంత్రం 6:00 గంటల వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో వెల్లడించారు.జిల్లాలో బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధం ఉంటుందని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున ఎవరూ కూడా పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమిగూరాదని తెలిపారు.పోలింగ్ కేంద్రం నుండి 100 మీటర్ల హద్దును దాటి ఓటర్లు తప్ప ఎవ్వరు లోపలికి రాకూడదని సూచించారు.కావున జిల్లాలో ప్రజలు ఇట్టి విషయం పైన దృష్టి సారించి పోలీస్ అధికారులకు,సిబ్బందికి సహకరించాలని కోరారు.ఎవరైనా ఈ నియమ నిబంధనలను పాటించకుండా ఇబ్బందులకు గురిచేస్తే అట్టి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే సీ-విజిల్ యాప్ ద్వారా గానీ,డయల్ 100కి ఫోన్ చేసి గానీ దగ్గరలోని పోలీసు అధికారులకు గానీ సమాచారం అందించాలని ప్రజలను కోరారు. మన జిల్లాలో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ఉంటుందని,ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించి తమ ఓటు హక్కును వినియోగించుకుని పోలింగ్ శాతాన్ని పెంచాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం 12 అంత రాష్ట్ర మరియు 04 అంతర్ జిల్లా చెక్పోస్టుల ను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అక్రమం గా నగదు మద్యం మరియు మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో మొత్తం 971 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అందులో 146 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్నాయని తెలిపారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు.చెక్ పోస్టుల ద్వారా మరియు జిల్లా పోలీసులు చేపట్టిన వివిధ తనిఖీలలో జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 1,33,18,381/-ల రూపాయల నగదును, రూ.17,75,728/- ల విలువ గల 2696 లీటర్ల మద్యాన్ని, రూ.2,06,85,300/-విలువ గల 828 కేజీల గంజాయిని,11,74,500/- రూపాయల విలువ చేసే బంగారు, వెండి వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి మొత్తం రూ.3,69,53,909/- (మూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల యాభై మూడు వేలు) లను స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 660 కేసుల్లో 1082 మంది సమస్యాత్మక వ్యక్తులను బైండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు.ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపేందుకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో భద్రతా బలగాల చేత ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఓటు హక్కుపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల అధికారులతో సమన్వయం పాటిస్తూ సరిహద్దుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం

- **పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి: పెద్దబోయిన ఉమా శంకర్**



**సింగరేణి మే 11:** ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో మే 13న జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. సింగరేణి మండలం ప్రజానికం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి గెలుపుకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో అందరూ సమిష్టిగా కృషి చేస్తూ భారీ మెజార్టీ అందివ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామీలు అమలు చేస్తూ ఇచ్చిన వాగ్దానాలు ఇచ్చిన వాగ్దానాలు ఎలక్షన్ కోడ్ ముగిసిన అనంతరం ప్రతి ఒక్కరికి అందుతాయని కాంగ్రెస్ గెలుపుతో జిల్లా అభివృద్ధి మారుతుందని అన్నారు. జిల్లా అభివృద్ధి చెందుతుంది అంటే నియోజకవర్గంలోని మండలాలు కూడా అదే విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే మే 13న హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరారు.

# ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చెయ్యండి..

- **జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్**

**ఖమ్మం కలెక్టర్, మే 11, కెరటం న్యూస్:** ఎన్నికల ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేస్తున్న ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, అన్ని సెగ్మెంట్ల రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంలు,





కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల్లో సెక్టార్లు, పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి టేబుళ్ల ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రి తీసుకొనే, అప్పగించే సందర్భాల్లో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఏ సెగ్మెంట్ కు సంబంధించి ఆయా సెగ్మెంట్ కు కేటాయించిన ప్రదేశంలో సులభంగా వెళ్లేలా ఆయా సెగ్మెంట్ లకు కేటాయించిన కలర్ కోడ్ అనుసరించేలా చూడాలన్నారు. బస్సుల రాకపోకలు ఇబ్బందులు తలెత్తకుండా కార్యాచరణ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. స్ట్రాంగ్ రూం ల వద్ద సిసి కెమెరాల ఏర్పాటును పరిశీలించారు. కారిడార్ లలో మంచి వెలుతురు వుండేలా లైట్లను పెంచాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూం పనులు శనివారం రాత్రి లోగానే పూర్తిచేయాలన్నారు. ఎండలు దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అకాల వర్షం వస్తే, అందుకు సన్నద్ధంగా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన తెలిపారు. పోలింగ్ సిబ్బంది, పోలీసులు, సూక్ష్మ పరిశీలకులకు భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. పనులన్నీ ఆదివారం ఉదయం 6 గంటల లోపు పూర్తయ్యేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, ఆర్ అండ్ బి ఏఇఇ విశ్వనాథ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్‌ను గెలిపించండి

- **రామసహాయం**

**రఘురాంరెడ్డి గెలుపు లక్ష్యంగా**

**సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**



**ఖమ్మం, కెరటం న్యూస్:** సిపిఎం, సిపిఐ పార్టీలు బలపరుస్తున్న ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కోరుకుంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం పట్టణంలో 300 ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. ర్యాలీ సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనం నుండి ప్రారంభమై బైపాస్ రోడ్డు మీదుగా ఎన్.టి.ఆర్.సర్కిల్, ఇల్లందు క్రాస్‌రోడ్, జడ్‌పి సెంటర్, వైరా రోడ్డు, పాత బస్టాండ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఎన్.ఎస్.టి.రోడ్డు, సరిత క్లినిక్ సెంటర్, నిర్మల్ హృదయ్ స్కూల్ మీదుగా సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద ముగిసింది. ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని ప్రజలను, పార్టీ శ్రేణులను కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వామపక్ష పార్టీలు కలిపి కాంగ్రెస్‌కు పూర్తి మద్ధతు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని, దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, అధిక ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్‌లతో పాటు అన్ని ధరలు విపరీతంగా పెరిగి దేశంలో సంక్షోభం వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అండగా మోడీ వున్నారని తెలిపారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపిని ఓడిరచి రాజ్యాంగాన్ని, లౌకిక విధానాలను పరిరక్షించే ఇండియా కూటమి ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, ఆర్. ప్రకాష్, నాయకులు బోడపట్ల సుదర్శన్, ఎస్ కె మీరా, కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, బండారు యాకయ్య, హిమాం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా సమితి వారి ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమములు



**రఘునాథ పాలెం, కెరటం న్యూస్:** శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యం లో వేసవి దాహార్తి ని తట్టుకొనుటకు, తీవ్ర ఎండనుండి బహుజనులకు కాపాడే ప్రక్రియలో భాగంగా సేవా సమితి సభ్యులు పెనుగొండ శ్రీనివాస రావు-జయ, బొడెంపూడి నాగేశ్వర రావు సౌజన్యముతో 500ల మంది అన్నార్తులకు, బాటసారులకు, ఆటో, రిక్షా కార్మికులకు, వివిధ వర్గాల ప్రజలకు 100లీ. చల్లని మజ్జిగను స్థానిక హర్కారా భావి సెంటర్ నందు పంపిణి చేయడం జరిగినది. అదేవిధ ముగా చి. సాయి సౌమిత్ -కీర్తన (లండన్)వారి వివాహ దినోత్సవం సందర్భముగా టీఎన్జీఓస్ కాలనీ నందు గల "మన ఆశ్రమం వెల్ఫేర్ సొసైటీ లో 20మంది వృద్ధులకు ఒక నెల కిరాణా సామాగ్రిని, బిస్కెట్స్ మరియు చీరెలు, టవల్స్, దుప్పట్లను ఆశ్రమ నిర్వాహకులు. మౌలాలి కి దాతల పక్షనా వారి తల్లీ తండ్రులు మిట్టపల్లి వెంకట రాధాకృష్ణ -కళ్యాణి అందించినారు. యీ సేవా కార్యక్రమ ములలో కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు, సుబ్బారావు, రాయ పూడి వెంకటేశ్వర రావు, సాయికు మార్, సూరినేటి మల్లేశం, జమీల్ తదితరులు పాల్గోన్నారు.

# ఓటు వేసేందుకు 12 రకాల కార్డుల్లో ఏదో ఒకటి అనుమతి...

- **కలెక్టర్ వీ పీ గౌతమ్**



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్:** ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వాళ్లు ఆధార్ కార్డు, ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్.పి.ఆర్. కింద ఆర్.జి.ఐ. జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటో తో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పి.ఎస్. యు.లు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డు (యు.డి.ఐ.డి.) లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు. అర్హులైన ఓటర్ లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా పోలింగ్ రోజు మే 13న సమయం కేటాయించి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ టూరిస్టులకు అవకాశం ఇవ్వొద్దు: ఎమ్మెల్సీ తాతా మధు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** బిఆర్ఎస్ పాలనలో మాయమైపోయిన ఇంవేటర్స్ జనరేటర్లు, కన్వర్టర్లు నీళ్ల ట్యాంకులు మళ్లీ కాంగ్రెస్ పాలనలో ప్రత్యక్షమయ్యాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా కాంగ్రెస్ పాలకుల వైఫల్యంతో ఖమ్మం నగరంలో మంచి నీళ్లు & కష్టాలు కరెంటు కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. నాడు కెసిఆర్ సారథ్యంలో తెలంగాణలో ప్రగతి సంక్షేమం కొనసాగింది. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే తెలంగాణ ప్రగతి ఆగిపోయింది. పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే అత్యధికంగా గెలవబోతున్నట్లు సర్వే ఫలితాలు తెలుపుతున్నాయి. ఖమ్మం జిల్లా ముఖచిత్రం తెలియని వ్యక్తులు ఖమ్మం ప్రగతికి ఎలా దోహద పడతారు...? ఖమ్మం జిల్లా బిడ్డగా ఖమ్మం జిల్లా సమస్యలపై అవగాహన ఉండి పార్లమెంట్ సభ్యుడిగా అనుభవం ఉన్న నామ నాగేశ్వరరావు గారికి గెలుపుతోనే మన జిల్లా ప్రగతి కొనసాగుతుంది. ఖమ్మం కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వర రావు విజయాన్ని ఆకాంక్షిస్తూ పార్టీ నాయకులతో కలిసి ప్రసారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఖమ్మం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, కార్పొరేటర్లు శీలంశెట్టి వీరభద్రం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొన్నం వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమకారులు సుబ్బారావు, జక్కుల లక్ష్మయ్య, మోహన్ రావు, జమిల్, ఇమామ్ పాల్గొన్నారు.

# గార్ల లో పోలీసులు కావాతు..



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** శనివారం గార్ల మండల కేంద్రంలో గార్ల బయ్యారం సీఐ భూక్య రవికుమార్ గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ ఆధ్వర్యంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు, సెంటర్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా వీధులలో పెద్ద సంఖ్యలో గార్లకు విచ్చేసిన సిబ్బందితో విచ్చేసిన కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా సీఐ రవికుమార్, ఎస్ఐ జీనత్ కుమార్ లు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సహకరించాలని ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటేయండి: ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య





**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** శనివారం గార్ల మండల కేంద్రంలో స్థానిక నెహ్రూ సెంటర్లో ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మరియు గార్ల వామపక్ష పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు, అనంతరం నెహ్రూ సెంటర్లో ఏర్పాటు చేసిన రోడ్ షోలో ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బిల్లును ఆమోదించిన సోనియా గాంధీకి కృతజ్ఞతలుగా రాహుల్ గాంధీని ప్రధాని పీఠంపై కూర్చోపెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి గార్ల జడ్పిటిసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, గార్ల ఎంపిపి బట్టు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు, సిపిఎం జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, గార్ల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ, కాంగ్రెస్, సిపిఎం సిపిఐ నాయకులు,కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి: ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గార్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు గార్ల మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా నెహ్రూ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా పార్టీ కార్యకర్తలు అభిమాను లు బైక్ ర్యాలీ తీశారు, మహిళా మణులు మంగళహారతులు పట్టి ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితకు ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత మాట్లాడుతూ అమలు సాధ్యం కానీ హామీలను ఇచ్చి గద్దనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బుద్ధి చెప్పాలని, బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విభజన చట్టంలో ఉన్న బయ్యారం ఫ్యాక్టరీ ఇవ్వకుండా రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టారని ప్రభుత్వ ఆస్తులు రైలు, ఎల్ఐసి ,లో ప్రభుత్వ ఆస్తులన్నీ అమ్ముకున్నారని, ఆదాని అంబానీ వేల కోట్లు ఆస్తులు కట్టబెట్టారు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఈ రెండు పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని, నేను ప్రచారంలో ఎక్కడికి వెళ్ళినా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నామని, ఇప్పుడున్న ప్రభుత్వం హామీలకే పరిమితమైందని ప్రజల్లో బాగా వ్యతిరేకత ఉందని తప్పకుండా పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయ సాధిస్తారని, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు, అనంతరం గాట్లు మండలం నుండి పుట్టకోట బజారుకు చెందిన వారు ఈనెల కేసీఆర్ రోడ్ షో కు హాజరైన తిరుగు ప్రయాణంలో ఆటో ప్రమాదంలో గాయాలై ఇంటి దగ్గర చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటు ఒదని తెలిపారు, ఈ కార్యక్రమంలో గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేష్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా, గార్ల పట్టణ అధ్యక్షులు గాజుల గణేష్, మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# చే జిక్కించుకునే జోష్..

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఎటు చూసినా జనమే.. కదన ఉత్సాహంతో కదిలొచ్చిన కాంగ్రెస్ శ్రేణులమయమే. మేమున్నాం.. మీ భారీ విజయంలో బాసటగా నిలుస్తాం అంటూ.. చేయి.. చేయి కలిపిన కమ్యూనిస్టులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులతో ఖమ్మం.. జన గుమ్మ మై శనివారం పులకించింది. కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి భారీ విజయాన్ని కాంక్షిస్తూ.. వందలాది బైకులతో.. ఆయా పార్టీల జెండాలను రెపరెపలాడిస్తూ చేపట్టిన ర్యాలీ కొత్త ఊపు నింపింది. ఎన్ఆర్అండ్ బీజీఎన్ఆర్ కళాశాల నుంచి మొదలై ఎన్టీఆర్ సర్కిల్ వరకు.. నగరంలోని ఎస్ఆర్అండ్ బీజీఎన్ ఆర్ కళాశాల ఎదుట ప్రధాన రహదారిపై ఈ బైక్ ర్యాలీ శనివారం సాయంత్రం ఆరంభమైంది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి హాజరై లాంఛనంగా




ప్రారంభించారు. రెట్టించిన ఉత్సాహంతో వందలాది బైకులు.. రయ్ న ముందుకు దూసుకుపోతుండగా.. శ్రేణులు కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తించారు. ఈ ప్రదర్శన ఇల్లెందు క్రాస్ రోడ్, వీఆర్ కే సిల్క్స్, మమత మార్గం, చెరువు బజార్, చర్చి కాంపౌండ్, శ్రీనివాస నగర్, వ్యవసాయ మార్కెట్, పీఎస్ఆర్ మార్గ్, కాల్వొడ్డు, మయూరి సెంటర్, బస్ డిపో, రాపర్తి నగర్ మీదుగా సాగి.. ఎన్టీఆర్ సర్కిల్లో ముగిసింది. ఎన్నికల నియమావళిని పాటిస్తూ.. నిర్దేశించిన సమయంలోపు విజయవంతం చేశారు. అన్ని ప్రాంతాల్లో ప్రజలు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. మంత్రులు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహమ్మద్ జావేద్, వామపక్ష, టీడీపీ నాయకులు అందరికీ అభివాదం చేస్తూ.. మరింత ఉత్సాహం నింపారు. రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందా%శ%.. ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని.. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేసుకుందామని అన్నారు. ఈనెల 13వ తేదీన అందరూ బాధ్యతగా తమ తమ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి.. హస్తం గుర్తుపై ఓటేసి.. ఘన విజయాన్ని అందించాలని కోరారు.

## పోరాటాలు, ఉద్యమాలతోనే సామాజిక న్యాయం

**ప్రొఫెసర్ ప్రభంజన యాదవ్,**

**డాక్టర్ అయేషా సుల్తానా**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో అభివృద్ధి చెందటమే కాకుండా పలు పోరాటాలు ఉద్యమాల ద్వారా మాత్రమే సామాజిక న్యాయం సాధించగలరని, తద్వారా తమ సాధికారత నూ పిలుపుకోగలరని ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొఫెసర్, సోషల్ జస్టిస్ జేఏసీ చైర్మన్ ప్రభంజన యాదవ్, జాతీయ మానవ హక్కులు, న్యాయ కమిషన్ సభ్యు రాలు, జమాతే ఇస్లామీ హింద్ నెంబర్ డాక్టర్ ఆయేషా సుల్తానా అన్నారు. శనివారం ఖమ్మంలోని హోటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్లో వీర నారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన " సామాజిక న్యాయ సాధనలో మహిళల పాత్ర " అంశంపై సదస్సు లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రొఫెసర్ ప్రభంజన యాదవ్ మాట్లాడుతూ ఆర్యుల రాకతోనే భారత ఉపఖండంలోని మహిళల విలువలు తగ్గి అసమానతలకు గురయరని తెలిపారు. ఇందులో ఆర్య బ్రాహ్మణుల పాత్ర కీలక మన్నారు. ఆర్యుల కన్నా



ముందు భారత ఉపఖండంలో మాతృస్వామిక వ్యవస్థ ఉందని , ఆనాడు మహిళా సాధికారత ఉచ్చ దశ ఉండేదని తెలి పారు. నేటి అసమానతలు చేదించి, మహిళలు తిరిగి తమ సాధికారత నిలుపు కోవాలంటే, సామాజిక న్యాయం సాధించాలంటే పోరాటాలు, ఉద్యమాలు చేయాలని , అందుకు తమ ఇంటినుంచి మొదటి అడుగులు వేయాలని పిలుపు ఇచ్చారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ ఆయేషా సుల్తానా మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో మహిళలు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినిగించుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కల్పనలో ఓటు హక్కు కూడా ఒక ముఖ్యమైన భాగం అన్నారు. విద్య ఉపాధి హార్దిక సామాజిక రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరిగితే, సామాజిక న్యాయం తో పాటు మహిళా సాధికా రత సాధ్యమన్నారు. దేశ సమైక్యత, సమగ్రత, మన రాజ్యాంగం, లౌకిక త కాపాడే ప్రగతిశీల, ప్రజాస్వామ్య శక్తులకు, వాదులకు ఓటు వేయాల్సిన అవసరం ఉందన్నారు. వీర నారీమణు ల ఆశయ సాధన సమితి గౌరవ అధ్యక్షురాలు షేక్ నజీమా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె వి.కృష్ణారావు, రిటైర్ సీఐ నాగయ్య లు ప్రసంగించగా సమితి అధ్యక్షురాలు భు ఖ్య ఉపేంద్ర బా యి, సమితి నాయకులు జ్యోతి కృష్ణవేణి అల్లూరి నాగలక్ష్మి త్రివేణి ఉష పావని శృతి దినకుమారి ధనలక్ష్మి కల్పన స్వరూప రాణి లలిత ఝాన్సీ రాణి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్, నాయకులు జగదీష్, విజయ్ కుమార్, రవీందర్ నాయక్, వీరన్న నాయక్, అనిల్ నాయక్, పాషా, సురేష్ శ్రీను, రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.